29న విజయవాడలో ధర్నాను విజయవంతం చేయండి : ఏపీటీఎఫ్ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సిపీఎస్, జీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయటానికి, విద్యా రంగాన్ని విధ్వంసం చేస్తున్న జి.ఓ:117 రద్దు కొరకు, కారుణ్య నియామకాల సాధన కోసం, నూతన పి.ఆర్.సి, పెండింగ్ డి.ఏల సాధన, వేలరూపాయల పెండింగ్ బకాయిల చెల్లింపు తదితర 17 ముఖ్యమైన సమస్యలు మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29 వ తేదీన విజయవాడ ధర్నా చౌక్, అలంకార్ సెంటర్ వద్ద జరుగు రాష్ట్ర స్థాయి ధర్నా నందు జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సీపీఎస్ ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి డిమాండ్లను సాధించుకోవాలని, సమస్యలు పరిష్కరించుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు కె.వి.జి.కీర్తి, గౌరవాధ్యక్షులు ఎ.అమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

రుణాలను సద్వినియోగం చేసుకోండి : ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా విదేశీ విద్య కొరకు వ్యవసాయ రైతులకు రుణాలు అంత చేయటం అభినందనీయమని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని పీడీసీసీ బ్యాంక్ కార్యాలయంలో చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన వైఎంప్రసాద్‌రెడ్డి (బన్ని)ని అభినందిస్తూ కార్యాలయంలో పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధి బాటలో తీసుకొచ్చేందుకు పాలక వర్గం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. బ్యాంకు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. భారతి డిపాజిట్ స్కీమ్స్‌లో మధుపర్లు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, సీఈవో ప్రకాష్, వరప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం : ఎంపీపీ కామూరి అమూల్య

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం సూరవారిపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ కామూరి అమూల్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితగా మందులను పంపిణీ చేశారు.పేదల ఆరోగ్యానికి దృష్టిలో ఉంచుకొని సీఎం జగనన్న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ అమూల్య అన్నారు. కార్యక్రమంలో సురవారిపల్లి సర్పంచ్ కాశమ్మ, బాదినేనిపల్లి సర్పంచ్ జయరామిరెడ్డి, ఎంపీడీవో నరసయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దారపనేనికి సన్నిహితుల పరామర్శ

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఇటీవల హైదరాబాద్ సిటిజన్ కార్పొరేట్ హాస్పటల్ నందు స్టంట్సు వేయించుకొని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగృహానికి చేరారు. దారపనేని చంద్రశేఖర్‌కు అత్యంత సన్నిహితులు పామూరు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ మొహిద్దిన్, రియల్టర్ పంగా నాగేంద్రం యాదవ్ శుక్రవారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

దళితులు సైకిల్ యాత్రలో ముందుండాలి

విశాలాంధ్ర- వెలిగండ్ల : తెలుగుదేశం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు చేపట్టిన సైకిల్ యాత్రలో దళితులు ముందుండాలని ప్రకాశం జిల్లా ఎస్సీ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజు అన్నారు. శుక్రవారం దర్శిలో చేపట్టిన సైకిల్ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెస్ రాజు సైకిల్ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నందున దళితులు ముందుండి యాత్రను విజయవంతం చేయాలని తద్వారా నేటి ప్రభుత్వంలో దళితులకు జరుగు తున్న అన్యాయాలను ఎండగట్టేందుకు ముందుండాలని ఇది దళితులను దగా చేస్తున్న ప్రభుత్వమన్నారు. ఇకనైనా దళిత తమ్ముళ్లు, అక్క చెల్లెలు కళ్ళు తెరిచి మన హక్కులను మనం కాపాడుకోవాలన్న మనకున్న పథకాలను మరల పొందాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తేనే సాధ్యమవుతుందని పప్పు బెల్లాలకు ఆశపడి మన ఎదుగుదలను మనం నివారించుకోవద్దని అన్నారు.

ఘనంగా ఇర్రి వారి వివాహా వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి సోదరుడు కుమారుడు వెంకట శివారెడ్డి వివాహా మహోత్సవం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం రాత్రి జరిగింది. కనిగిరి మాజీ శాసనసభ్యులు, టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, తెలుగు యువత నాయ కులు లక్ష్మీ నర్సాపురం ఎంపీటీసీ బొల్లా నర సింహారావు చౌదరి, సయ్యద్ అమీర్ బాబు వివాహా వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ ధ్యేయం

సర్పంచి గుడ్డెపోగు రమేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు : ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ముఖ్య అతివేయమని జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేద ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి వైద్యాన్ని చేరువ చేస్తున్నారని సుంకేసుల సర్పంచి గుడ్డెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లా డుతూ దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో వైద్య సదు పాయాలు మెరుగుపరిచి వాటిని పేదలకు చెరువచేసేందుకు ఫ్యామిలీ డాక్టర్ పథ కాన్ని కూడా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్యాంపులో పక్షవాతం వచ్చి కింద పడిన గుమ్మ తిబ్బయ్యను అక్కడ ఉన్న డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు స్పందించి వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ, మలేరియా మార్కాపూరం డివిజన్ కోఆర్డినేటర్ ఇశ్రాయేలు, హెచ్.వి కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి ఆర్. పెద్దిరాజు, ఎమ్ యలు హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ : జీసీడీఓ ప్రమోదా



విశాలాంధ్ర-హనుమంతునిపాడు: హనుమంతునిపాడు మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయాన్ని బాలికల అభివృద్ధి అధికారి ప్రమోదా శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, బాలికలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయినీలకు తగు సూచనలు చేసారు. వీరి వెంట ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ఇందిరా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

సురక్ష తో ఆరోగ్య భద్రత : ఎంపీపీ గంగసాని

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు భరోసా కల్పిస్తుందని ఎంపీపీ గంగాసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పడమర కట్ట కింద పల్లి సచివాలయంలో సర్పంచి చల్లా శివమ్మ, ఎంపీటీసీ గట్ల శివకుమారితో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి శ్రీనివాసులు, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, గాజులపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంలో గంగసాని, ఆకుపాటి.



విశాలాంధ్ర-పామూరు : స్థానిక కందుకూరు రోడ్డులో చీర్లదిన్నె మాధవ శుక్రవారం నూతన గృహప్రవేశం చేశారు. వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్‌రెడ్డి, పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్‌లు పాల్గొని మాధవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మితికల బాలకృష్ణ, పుప్పాల రాంమూర్తి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

తాగునీటి సమస్యపై అధికారులు దృష్టి పెటాలి

- కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రాగు నీటికి ఇబ్బంది కలుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం త్రిపురాంతకంలోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో "జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే జిల్లా స్థాయి అధికార యంత్రాంగం మొత్తం మండల స్థాయి కార్యక్రమానికి హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ స్పందన కార్యక్రమానికి సుమారు 220 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా వచ్చాయన్నారు. అదే విధంగా అభివృద్ధి అంశాలైన సీ.సీ.రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీటి సమస్యల గురించి ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. 2020 నుంచి 2023 వరకు ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటి సరఫ రాకు సంబంధించిన బిల్లులు చెల్లింపు ప్రక్రియను ప్రభుత్వం ఈ రోజు ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లాకు సుమారు రూ.130 కోట్లు రావాల్సి వుండగా 15 రోజులలోపు ఈ నగదు వారి ఖాతాలలో జమ అవుతుందని చెప్పారు. త్రాగునీటి సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జలజీవన్ మిషన్లో భాగంగా కొత్త పంపిణీ పాయింట్లు, ట్రాన్స్ మిషన్ పాయింట్లు ఏర్పాటు చేస్తామన్నారు. తద్వారా నీటి వనరులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుండి తక్కువగా ఉన్న గ్రామాలకు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక మంత్రివర్యులు శ్రీ ఆదిమూలపు సురేష్ గారు అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయారని, కానీ ఇక్కడ ఉన్న సమస్యలను తనకు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగేలా పీటీషన్లను పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

త్రిపురాంతకంను కరువు మండలంగా గుర్తించాలి

స్పందనలో వినతి పత్రం అందిస్తున్న సీపీఐ బృందం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి డి శ్రీనివాస్ అన్నారు.త్రిపురాంతకం మండలంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కలెక్టర్ ప్రత్యేక స్పందన నిర్వహించారు. సీపీఐ బృందం స్పందనా కార్యక్రమంలో వినతి పత్రం అందించారు. వర్షాలు, సాగర జలాలు రాక రైతు వేసిన పంటలు నీలులేక ఎండిపోతున్నాయ న్నారు. పంట నష్ట పరిహారం జరిగిన రైతులకు నష్ట పరిహారం, కరువు పెన్షన్ 10 వేలు, ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు రోజుకు 6 వందల రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న త్రిపురాం తకం మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య మరికొందరు సీపీఐ నాయకులు కార్యకర్తలు వున్నారు.

శంకవరంలో నీటి కష్టాలు

ఖాళీ బిందెలతో శంఖవరం మహిళలు

విశాలాంధ్ర-కనిగిరి : చంద్రుడు పై నీటి జాడ కోసం అన్వేషణ సాగిస్తున్నాం... కానీ భూమండలంపై అందరికీ మంచి నీటిని అందించలేకపోతున్నాం. తాగునీరు, వాడుక నీరు కోసం గ్రామంలోని ప్రజల నీటి కష్టాలు కన్నీళ్లను తెప్పిస్తున్నాయి. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం గ్రామ ప్రజలకు వాడుక నీరు లేక నానా అగచాట్లు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంకవరం గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకును నింపాలంటే రెండు డిప్ బోర్లు ఉన్న పనిచేయకపోవడంతో వాడుక నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న డిప్ బోర్ లోఒకటి ఒట్టిపోయిందని, మరొకటి అదనపు పైపులు ఏర్పాటు చేయక పోవడంతో

నిరుపయోగంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో సుమారు 300 గృహాలు ఓవర్ హెడ్ ట్యాంకర్ నుంచి వచ్చే నీళ్లతోనే అవసరాలు తీర్చుకునే పరిస్థితి. గత నెల రోజులుగా నీటి సరఫరా సక్రమ ంగా లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా సొంత ఖర్చుతో నీళ్లు తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయ పరపతి సంఘానికి నిధులు కేటాయించాలి

పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆ సంఘం చైర్మన్ పువ్వాడ వెంకట సుజాత రాంబాబు కోరారు. శుక్రవారం కేంద్ర సహకార బ్యాంకు ఒంగోలు నందు మహాజన సభ జరిగింది. మహాజన సభకు హాజరైన పామూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు హాజరయ్యారు. పెట్రోల్ బంకు మంజూరు అయిందని నిర్మాణానికి నిధులు కేటాయించాలని, అలాగే భవన నిర్మాణానికి స్థల సేకరణ చేయించాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించామని, కేంద్ర సహకార బ్యాంకు ద్వారా నిధులు కేటాయించాలని ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్ పర్సన్ వై ఎం ప్రసాద్ రెడ్డి (బన్నీ)కి వినతిపత్రం అందజేసినట్లు పువ్వాడి వెంకట సుజాత రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పునాటి ప్రభాకర్, పూనాటి ఆదినారాయణలు ఉన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

మార్పులకు ఈ నెల 29 వరకు అవకాశం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఖరీఫ్ 2023 సంబంధించి పంట నమోదులో రైతుల సౌకర్యార్థం అన్ని గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో నోటీసు బోర్డులలో అంటించడంతో పాటు గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు చదివి వినిపించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని ఉమామహేశ్వర పురం. ఉల్లగల్లు, జమ్మలమడక, సింగన పాలెం, పులిపాడు, పోలవరం, శంకరాపురం, వేముల, పూరిమెట్ల, వేముల బండ, పశువుగల్లు, మారెళ్ళ, నూజిలపల్లి, ముండ్లమూరు, తదితర గ్రామాలలో శుక్రవారం గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులకు తెలియ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దర్శి వ్యవసాయ శాఖ ఏడిఏ బాలాజీ నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంట నమోదు అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. పంట నమోదులో పేర్లు లేని వారు ఆధార్ నంబర్లు తదితర అంశాలతో చేర్పుల మార్పులకు ఈనెల 29వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొని సరిచూసుకో వాలన్నారు. నవంబర్ ఒకటో తేదీ నా తుది జాబితాను ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాకర్ల మొలకయ్య. వీఆర్వో పి వేణుగోపాల్ రెడ్డి. సిహెచ్‌సీ కన్వీనర్ ఏ రాఘవరావు, వీఏ ఏలువై రాదామని, బాల వెంకటయ్య, శైలజ, అనిల్ కుమార్. తిప్పే స్వామి, నిర్మల, గిరి బాబు, క్రాంతి రత్న, ఆంజనేయులు, త్యాగ రాజు, రాము, గజ్జ ప్రదీప్, కృష్ణారెడ్డి, ఆనంద్ కుమార్, శోభారాణి, వీరాంజమ్మ, బాల వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలం లోని అన్ని ప్రాథమిక, ప్రాథమి కోన్నత ఉన్నత పాఠశాలలకు జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా వంట పాత్రలతో పాటు క్రీడా పరికరాలు, గ్రంథా లయ పుస్తకాల పంపిణీ జరిగినట్లు ఎంఇఓ పి. ఆంజనేయులు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కిరణ్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగా ఎమ్డీఎమ్ వంటపాత్రలు ఎంతో ఖర్చుపెట్టి ప్రతీ పాఠశా లకూ పంపిణీ చేయటం ప్రక్క రాష్ట్రాలకు కూడా ఆదర్శమన్నారు. ప్రతీ రోజు కూడా వివిధ మార్పులతో రుచికరమైన ఆహార పదార్థాలు, రాగిజావ, చిక్కీ, విద్యార్థులు ఎంతో ఆనందంగా తినటం జరుగుతుందన్నారు. ఎంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం కోసం జగనన్న గోరుముద్ద కార్యక్రమం చక్కగా నిర్వహించబడుచున్నదని, ఆ వంటల నిర్వహణకు పాత్రలు లేక పాఠశాలల వంటలక్కలు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నట్లు, జగనన్న మంచి మనసుతో నేటినుంచి ఆ సమస్య తీరిపోయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ2 మల్లునాయక్, జెడ్పీటీసీ విజయభాస్కర్, సర్పంచ్ అరుణా బాయ్, వైసీపీ నాయకులు ఓబులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీటీఏ యూనియన్ సభ్యత్వ కాంపెయిన్

సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ క్యాంపైన్ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు మరియు మండల అధ్యక్షులు ఆర్. దయానందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపెయిన్‌లో రాష్ట్ర నాయకులు టి.ఐ. ప్రతాప్ మరియు సి.హెచ్.వెంగయ్య, జిల్లా నాయకులు బొప్పరాజు, సుబ్బారావు, దేపూరి వెంకటేశ్వర్లు, మర్రిమోషే, ఈ క్యాంపైన్‌లో పాల్గొని 40 మంది ఉపాధ్యాయులను సభ్యులుగా చేర్పించడం జరిగింది. అలానే డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, మరియు పీఫ్ లోన్స్ ను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అలానే జీపీస్‌ను వ్యతిరేకించడం జరిగింది. అలానే ఉపాధ్యాయ సమస్యలపై బిటిఏ నిరంతరం పోరాడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.

లాభాల బాటలో సహకార బ్యాంక్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు గడచిన ఆర్థిక సం॥ రానికి లాభాల బాటలో నడిచిందని బ్యాంకు చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని బ్యాంకు కార్యాల యంలో 68వ మహాజన సభ నిర్వహించారు. పాలక వర్గ సభ్యులు అధికారులు పిఎసిఎస్ అధ్యక్షులతో జరిగిన సమావేశంలో ప్రధాన ంగా విదేశీ విద్య కోసం వ్యవసాయ రంగ రైతులకు రుణాలు ఇచ్చేందుకు తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. కమర్షియల్ బ్యాంకు లాగానే కార్ లోన్లు, బైక్ లోన్లు, హౌసింగ్ లోన్లు, పాల వెల్లువ తదితర స్కీముల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందించడం జరిగిందని అన్నారు. భారతి పేరుతో బయట బ్యాంకులు కంటే ఒక్క శాతం ఎక్కువ వడ్డీని అందిస్తూ డిపాజిట్ స్కీమును ప్రవేశపెట్టామని మధుపరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఉద్యోగుల ప్రమోషన్లు, నూతనంగా ఉద్యోగాల రిక్రూట్మెంట్ చేసుకు నేది కూడా తీర్మానం చేయడం జరిగింది అని అన్నారు. బ్యాంకు సీఈఓ వై ప్రకాష్ ప్రొఫెష నల్ డైరెక్టర్ వం ప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్స్ సయ్యద్ నూర్‌అహ్మద్, బొడ్డు జయరామి రెడ్డి ఆప్కాపు డీజీఎం ఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమనేత మృతి



విశాలాంధ్ర-దర్శి : దర్శికి చెందిన ఉద్యోగ, కార్మిక, అభ్యుదయ భావా సామాజిక ఉద్యమా నేత రాష్ట్రదళితసేన నియోజకవర్గం అధ్య క్షులు కె. మార్కు మృతి చెందారు. రాత్రి రెండు గంటల సమయంలో అనారోగ్యంతో మృతి చెందిననట్లు కుటుంబ సభ్యులు తెలి పారు. శుక్రవారం అయన సేవలను కొని యాడారు. సాయంత్రం 4.గంటలకు దర్శి ఎన్ఎస్పీ కాలని నుండి పొదిలి రోడ్డు వరకు అంతిమయాత్ర జరిగింది. మార్క్ స్నేహితులు, బంధువులు, ఆత్మీయ అభిమానులు, అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

దీపావళి మందులు అమ్మితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో దీపావళి మందులు అనుమతులు లేకుండా అమ్మినట్లయితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ మహమ్మద్ నయీమ్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి మందులు అమ్మదలచిన వారు ముందుగా పోలీస్, రెవిన్యూ, మండల పరిషత్ అధికారులను సంప్రదించాలన్నారు. మీరు ఏ ప్రాంతంలో షాపులు పెట్టదలచు కున్నారో తెలియజేస్తే అనుకూలమైన ప్రదేశాన్ని పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరు కూడా సమాచారం లేకుండా మందులు అమ్మరాదని తెలిపారు.

ఆదినారాయణరెడ్డికి పితృయోగం

విశాలాంధ్ర-శింగరాయకొండ : శింగరాయకొండ మండలం ఊళ్ల పాలెం గ్రామంకు చెందిన ఆంధ్రప్రభ విలేకరి ఆదినారాయణ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కొండేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శింగరాయకొండలోని కాటిపాపల కాలనీలో దుర్గయ్య మరణించడంతో ఆయనకు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల వైస్ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు సామంతుల రవికుమార్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, పఠాన్, ముండ్లపూడి సత్యనారాయణ, పేర్రాజు, సలీంబాషా తదితరులు ఉన్నారు.

Notice

IN THE COURT OF THE HON'BLE V ADDL.DIST. JUDGE : GUNTUR

I.A.No:239/2022 in
M.V.O.P.No: 318 / 2015

Between:
Adigopula Bharath ... Petitioner
And
Kistaparapu Satsh &Others ...Respondents

To,
R-4:Yarraguntla Seshaiah,
S/o.Not known, R/o.Door No:6-129, Z.P.Colony, Ongole (Proposed Respondent)

పై నెంబరు O.Pలోని ఐ.ఎ లో 4వ రెస్పాండెంట్ (ప్రపోజ్డ్) అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టువారు ది:17-11-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం. 10:30 ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 17-11-2023

పి.స్వామి
పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు

విద్యుత్ సమస్యలపై గళమెత్తిన జనం

కనపర్తిలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై వివరిస్తున్న కోమట్ల త్రినాధ రెడ్డి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై వివిధ గ్రామాల ప్రజలు విద్యుత్ లోక్ అదాలత్ సాక్షిగా గళమెత్తారు. ప్రమాదాలు పొంచి ఉన్న సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని లోక్ అదాలత్ చైర్ పర్సన్ సిజిఆర్ఎఫ్ జస్టిస్ ఎస్ విక్టర్ ఇమ్మానియేల్ దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం ఉప్పుగుండూరు గ్రామంలోని కాపు కళ్యాణ మండపంలో మెగా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్, రిటైర్డ్ జడ్జి ఎస్ విక్టర్ ఇమ్మానుయేల్ పాల్గొ న్నారు. ప్రాంత గ్రామమైన కనపర్తిలో 1971వి ముందు ఏర్పాటుచేసిన విద్యుత్ కండెన్సర్ పూర్తిగా శిథిలమై పలుచోట్ల ధ్వంసమై తీగల తెగిపడుతూ నిత్యం ప్రమాదాల కారణమవుతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని చెందిన మాజీ ఎంపీటీసీ గ్రామ రత్న అవార్డు గ్రహీత కోమట్ల త్రినాథ్‌రెడ్డి లోక్ అదాలత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలానే గ్రామంలో సుమారు 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు చాలావరకు దెబ్బతిని సిమెంట్ రోడ్లు వేయటం వలన తీగలు చెయ్యి ఎత్తితే అందేంత ఎత్తులో ఉన్నాయని, దానికి తోడు సిమెంట్ రోడ్లు వేయడం ద్వారా తరచూ గడ్డి ట్రాక్టర్లు టైరు బళ్ళుకు తగిలి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు కనపర్తి ఎస్సీ కాలనీ రెడ్డిపాలెంలో విద్యుత్ మీటర్లు పాతబడి సక్రమంగా పనిచేయడం లేదని చాలా ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు వంగి ఉండటం ద్వారా ప్రమాదాలు పొంచి ఉన్నాయని, చిన్నంగారి పట్టపాలెంలో 57ల క్రితం ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ కండెన్సర్ పూర్తిగా పాడై ప్రమాద బరితంగా మారిందన్నారు పేద మత్స్యకారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారని స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించు కోవడంలేదని రిటైర్డ్ జడ్జి విక్టర్ ఇమ్మానుయేల్ దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. దాంతోపాటు ఉప్పుగుండూరు గ్రామంలో పలు ప్రాంతాల్లో నిత్యం లో వోల్టేజ్ సమస్య వేధి స్తున్నా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు సాకులు చెబుతూ దాటవేస్తున్నారని పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు సైతం ప్రమాద భరితంగా మారాయని దళిత వాడల్లో నిత్యం లో వోల్టేజి సమస్య వేధిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు తెలగ తోటి జాన్సన్ సభ దృష్టికి తీసుకువచ్చారు దీంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై పెద్ద ఎత్తున విద్యుత్ వినియోగదారులు ఆయా గ్రామాల ప్రజలు అర్జీలను అందజేశారు. అనంతరం ఆయా సమస్యలన్నిటిని విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించి నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించేలా కృషి చేయాలని రిటైర్డ్ జడ్జి విక్టర్ ఇమ్మానియేల్ అధికారులను ఆదేశించారు విద్యుత్ సమస్యలపై వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరిస్తామని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఇ సత్యనారాయణ ,డీఇ శ్రీనివాసులు, ఏ డి ఏ మోహన్ రావు, ఎఇ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా "గ్రీవెన్స్ డే"

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విధి నిర్వహణలో జిల్లా పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించుటకు శుక్రవారం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే) ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది వారి యొక్క సస్పెండ్ నుండి రిలీవ్, బదిలీ మరియు ఇతర సమస్యలు గురించి ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. ఎస్పీ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి వినతులను స్వీకరించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరముగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలపై సత్వరమే తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు. పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి సిబ్బంది సమస్యల గురించి "గ్రీవెన్స్ డే" కార్యక్రమం ద్వారా తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిపై సత్వర పరిష్కార చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యం.సులోచన, సీఐ దుర్గ ప్రసాద్, శ్రీహరిరెడ్డి, హరిబాబు, స్పందన ఎస్సై సుదర్శన్ మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్‌లు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 31వ వరకు నిర్వహి ంచే పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాలమేరకు రెండో రోజు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో పోలీసు అధికారులు ఓపెన్ హౌస్‌ను నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్ ప్రదర్శనలో జిల్లా భౌగోళిక మ్యాప్, దిశ యాప్, డయల్ 112, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ముఖ్య విధులు, పోలీస్ యూని ఫామ్ ర్యాంక్స్, ట్రాఫిక్ రూల్స్ చిహ్నాలు, ఎన్‌డిపిఎస్, గ్యాబ్లింగ్, పోక్సో, ర్యాగ్గింగ్ చట్టాల వివరణ మరియు శిక్షలు, సైబర్ క్రైమ్ అవేర్నెస్, ప్రకాశం జిల్లా పోలీస్ అమరవీరుల వివరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌కు సంబంధించిన ఫ్లెక్సీలు, పోలీసులు రోజువారీ విధుల్లో ఉపయోగించే పరిక రాలు, బాంబు డిస్పోజల్ పరికరాలు, బాంబ్ బ్లాంకెట్, ట్రాఫిక్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, దిశ, రోడ్ సేఫ్టీ, వజ్ర వాహనాలు, ట్రోయింగ్ వెహికల్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు గురించి పోలీస్ అధికా రులు విద్యార్థులకు వివరి ంచారు. ఈ ఓపెన్ హౌస్‌కి వచ్చిన విద్యార్థు లకు చాక్ లెట్స్ పంచి పెట్టి ఓపెన్ హౌస్ లో తిలకించిన వాటిపై పోలీస్ శాఖకు సంబంధించి 25 ప్రశ్న లతో ఒక టెస్ట్ నిర్వహించారు. ఓపెన్ హౌస్ ప్రదర్శనను క్షుణ్ణంగా పరిశీలించి సమాధానాలు కరెక్టుగా రాసి ఎక్కువ మార్కులు పొందిన వారికి బహుమతులు కూడా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, హరిబాబు, ఆర్ఎస్సై సాంబశివయ్య,లు, సిబ్బంది పాల్గొన్నారు.

"ఫిట్ రైజ్-75" ఈవెంట్‌లో పాల్గొన్న జిల్లా పోలీస్ సిబ్బంది

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ 75వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న "ఫిట్ రైజ్-75" ఈవెంట్ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు ఎఆర్ డిఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ గ్రౌండ ్‌లో సిబ్బందికి యోగ, వ్యాయామము రన్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది జీవనశైలిని ఆరోగ్యకరంగా మెరుగుపరచడం, శారీరక దృఢత్వం మరియు మానసిక ఏకాగ్రత సాధించడం హైదరాబాదులోని నేషనల్ పోలీస్ అకా డమీ 75వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా వర్చు వల్‌గా హాజరై ప్రసంగించిన కేంద్ర హోం మినిస్టర్ అమిత్‌షా సందేశాన్ని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అధికారులు, సిబ్బంది వర్చువల్ విధానం ద్వారా ఆలకించారు. గౌరవ కేంద్ర హోం మినిస్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్ల భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ స్థాపించిన దగ్గర నుంచి ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వాలు కలిగి ఉండే అధికారులను తీర్చిదిద్ది ప్రజాసేవకే అంకితమయ్యే లాగా చేస్తున్నట్లు, విదేశాలలో ఉన్న అధికారులు ఈ అకాడమీ ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసుకొని వివిధ దేశాలలో భారతదేశ కీర్తి ప్రతిష్ట లను పెంచేలా ప్రజాసేవ చేస్తున్నారని, పోలీసు అధికారులు మెరుగైన ప్రజాసేవ చేయడానికి పోలీసు అధికారులు ఆరోగ్యంగా శారీరకంగా బలంగా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు చేస్తారని తెలిపారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ ట్యాంక్‌ను, క్రీడాదుస్తుల అందజేత

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి, విద్యార్థులకు మాజీ ఎంపీపీ స్వర్గీయ కుందూరు వెంకటరెడ్డి, చెరుకుల కాశిరెడ్డిల జ్ఞాపకార్థం, మరియు మాన్యకర్ వైజాగ్ వారి జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా దాత కుందురు శ్రీకాంత్‌రెడ్డి వాటర్ ప్యూరిఫైడ్ ట్యాంకును, క్రీడా దుస్తులను మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జున చేతుల మీదుగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై శ్రీనివాస్‌రావుకి అందజేయడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు,కళలు, వంటి విభిన్న అంశాలలో రాణించాలని కోరారు. అందుకే ఇగ్నైట్ యంగ్ మైండ్ కార్యక్రమాలను నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తు న్నానన్నారు. సమయ భావము లేనందువలన కుందురు శ్రీకాంత్ రెడ్డి ద్వారా ఇంకోసారి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై సూచనలు చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా దాత అయిన కుందురు శ్రీకాంత్ రెడ్డిని ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడులు శ్రీనివాసరావు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి సూరెడ్డి భూలక్ష్మి, మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు మండల సింగిల్ విండో అధ్యక్షుడు కుందురు సత్యనారాయణరెడ్డి, పొట్లపాటి వెంకటయ్య ఎంపీటీసీ, మురారి సుబ్బయ్య గ్రామ సర్పంచ్సుబ్బమ్మ. విశ్రాంత ఉపాధ్యాయుడు రావి వెంకట రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలిండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్‌లో పతకం

విశాలాంధ్ర-శింగరాయకొండ : మండలంలోని సచివాల యం- 3లో సంక్షేమ విద్య సహాయకులు శ్రీలక్ష్మి ఆలిండియా సివిల్ సర్వీస్ టోర్న మెంట్ 23,24 జాతీయ క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున కబడ్డీ పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించింది. దీంతో శింగరాయకొండమండల అభివృద్ధి కార్యా లయంలో ఎంపీడీఓ జమీవుల్లా సచివాలయం సిబ్బంది కలిసి శ్రీలక్ష్మికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ శింగరాయకొండ మండలం నుంచి పార్టిస్పేట్ చేసి పతకం సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఇంకా మరిన్ని బహుమతులు గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి సీహెచ్ సుధాకర్, ఏపీఓ సుధాకర్, పంచాయితీ సెక్రటరీలు, విద్యా సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

చెన్నారెడ్డి పల్లెలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో 21 50 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, 20,80,000 తో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను, గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా 20 లక్షలతో ఏర్పాటుచేసిన సిమెంట్ రోడ్లను, సుమారు మొత్తం63 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ భవనాలను మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కుందులు నాగార్జున రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిని గ్రామ సచివాలయ పరిధిలోనే ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబ్దుల్ మహీబ్, ఎంపీడీవో ఎస్ నరసింహులు, అన్ని శాఖల అధికారులు, మండల ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు,జిల్లా వైఎస్సార్‌సీపీ నాయకుడు సూరెడ్డి సుబ్బారెడ్డి, మండలం సింగిల్విండ అధ్యక్షుడు కుందూరు సత్యనారాయణ రెడ్డి, ఎక్కంటి శ్రావణి, తాటికొండ ఆంజనేయులు, గంట వెంకటరెడ్డి, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పార్టీ మరియుకార్యకర్తలు రమేష్‌రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, వెన్న పెద్ద సత్యనారాయణరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-ఒంగోలు : నవంబర్ 5వ తేదీన ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా, ఒంగోలు నగర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని సంఘం నేతలు తెలియజేశారు. శుక్ర వారం నగరంలోని సంఘ భవన్లో కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఆదేశాలతో రాష్ట్ర సంఘ సమన్వయకర్త గోనుగుంట బ్రహ్మానంద శర్మ ఆధ్వర్యంలో సంఘం ప్రకాశం జిల్లా, ఒంగోలు నగర నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా బీసీ లంతా తరలివచ్చి సభను జయప్రదం చేయవల్సిందిగా పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా నూతన గౌవర అధ్యక్షునిగా గోను గుంట బ్రహ్మానందశర్మ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా బలగాని అంజనేయులు, బెల్లంకొండ నాగరాజులు నియమితులైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు షేక్ అజీర్, శేషమ్మ, మోటే భాస్కర్, పందిటి శ్రీనివాసరావు, షేక్ షఫీ, మాచవరపు నాగాంజనేయులు, శ్రీలలిత, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

గడపగడపకి సంక్షేమ ఫలాలు : శాసనసభ్యులు బుర్రా

విశాలాంధ్ర-పీసీపల్లి : పెదచెర్లోపల్లి మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామ సచివాలయపరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి సచివా లయాల కన్వీనర్ శీలం సుదర్శన్, ఓకేరెడ్డి సర్పంచ్ శేషం పేరమ్మ పాలగిరి బాలిరెడ్డి పోలం గోవిందయ్య నల్లగంగుల శ్రీను ఎంపీటీసీ సభ్యులు ఆరుమూళ్ళ కుమారి మండల నాయకులు డబ్బుగొట్టు మహేష్ నాగ్ పరుచూరి రమేష్ యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి నరాల తిరుపతిరెడ్డి జేమ్స్ గుడిమెట్ల వెంకటేశ్వర్లు నరసింహంరెడ్డి లింగాలదిన్న నరసింహారెడ్డి చల్లా వెంకటేశ్వర్లు సారెడ్డి నాగార్జున శివరాం వెంకటేశ్వర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలు, పేద కుటుంబాలకు పదివేల కరువు పెన్షన్ ఇవ్వాలి వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కూలీలకు పేద కుటుంబాలకు నెలకు పదివేల రూపాయలు చొప్పున కరువు పెన్షన్ ను ఇచ్చి నిత్యవసర సరుకులు అందించాలని కోరుతూ శుక్రవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కొనకనమిట్ల సచివాలయ పంచాయతీ కార్యదర్శి కే రాజకుమారికి వినతిపత్రం అందజేశారు తీవ్ర వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయి కరువు పరిస్థితి ఏర్పడిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కే కోటేశ్వరరావు వినతి పత్రంలో పేర్కొన్నారు ఉపాధి హామీ పనులను కల్పించి వలస వెళ్లిన కుటుంబాల పిల్లలకు వృద్ధులకు ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు వ్యవసాయ కూలీ కుటుంబాలకు కరెంట్ బిల్లు రద్దు చేయాలని విన్నవించారు వినతిపత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ పెద్ద సిద్దయ్య పి కొండయ్య పి కోటయ్య జోజి చిన్న కొండయ్య రాజు తదితరులు ఉన్నారు.

ఎండుతున్న పంటలకు జాగ్రత్తలు తప్పనిసరి

విశాలాంధ్ర-పీసీపల్లి : మారిన వాతావరణ పరిస్థితులకు అను గుణంగా ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో రైతు సోదరులు తగు జాగ్రత్తలు తీసుకుని పంటలను కాపాడుకోవాలని కనిగిరి వ్యవసాయ సహాయకులు ఈ వెంకటరమణ మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తెలిపారు. ఎండుతున్న పంటలకు 2 శాతం యూరియా ద్రావణం,19-19-19 మందులను పిచికారీ చేసిన ఎడల సాగుచేసిన పంటలను బెట్ట నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు అనంతరం ఖరీఫ్ 2023 ఈ క్రాఫ్ నమోదు చేసుకున్న రైతు సోదరులు సామాజిక తనిఖీ నిమిత్తం వెంగలాయపల్లి చిన్నవరిమడుగు తలకొండపాడు ముద్దపాడు మురుగమ్మి రైతు భరోసా కేంద్రాల వద్ద గ్రామసభలు నిర్వహించి ప్రదర్శించారు. ఈ ప్రదర్శన జాబితాలు ఈనెల 26 నుండి 29 వరకు ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచడం జరిగిందని తెలియజేశారు. తద్వారా రైతులు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా గ్రామ వ్యవసాయ సహాయకులకు లిఖిత రాతపూర్వకంగా తెలియపరచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఏఓలు ఏఈఓలు విఏఏలు రైతులు పాల్గొన్నారు.

కనిగిరి అభివృద్ధి కావాలంటే.. తెదేపాను గెలిపించండి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీలోని శంఖవరం, కనిగిరి మండలంలోని తాళ్లూరు గ్రామాల్లో మన ఊరు.. మన ఉగ్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ చంద్రబాబు అక్రమ అరెస్టు తీరును ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కనిగిరి వైసీపీ పాలనలో గ్రామాల్లోని ప్రజలకు రోడ్లు, మంచినీళ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అస్తవ్యస్తంగా మారాయి అన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండ కడుతూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, గుడిపాటి ఖాదర్, షేక్ అహ్మద్, కోట సురేష్ బాబు, షేక్ రిజ్వాన్, షేక్ రెహమాన్, షేక్ మస్తానా (సుజల వాటర్ ప్లాంట్) , యువరాజ్, నంగుల వెంకటేశ్వర్లు,చెంచి రెడ్డి,వాసిదా, పార్వతీ, అరుణ, కరిమున్నీసా, శ్రీను, పెన్నా వెంకటేశ్వర్లు,ఖాదర్వలి, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

నేడే నూతన ఎంపీపీ ప్రమాణ స్వీకారం

ఎంపీడీవో మరియదాసు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం మండలపరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీపీ ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని ఎంపీడీవో మరియదాసు తెలిపారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు 1 కందుల వెంకటయ్య, అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతి కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు.

దర్శి సబ్ డివిజన్లో ఈక్రాప్ నమోదు పూర్తి

విశాలాంధ్ర-దర్శి : దర్శి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఈ క్రాప్ నమోదు పూర్తి చేయడం జరిగిందని దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో 1,25384.61 ఎకరాల్లో పంట సాగు మరియు ఈక్రాప్ నమోదు చేయడం జరిగిందని సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీ కొరకు ఆయన అన్నారు ఈనెల 29వ తేదీన ఆయా గ్రామా రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు చదివి వినిపించడం జరుగుతుందని పాల్గొని తెలియజేయాలని సవరణ కొరకు మీ రైతు భరోసా కేంద్రంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సంప్రదించాలని తెలిపారు. అభ్యంత రాలను రాత పూర్వకంగా తెలియజేయాలన్నారు. తుది జాబితా ప్రదర్శన అనంతరం మార్పులు చేయుటకు అవకాశం లేదన్నారు. రైతులు ఈ సదవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ యాదాల

విశాలాంధ్ర-ఒంగోలు : శుక్రవారం ఏపీ ఆరోగ్య శ్రీ ప్రత్యేక అధి కారి డాక్టర్ యాదాల అశోక్ బాబు సీఎం జగన్మోహన్ రెడ్డిని క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ సేవలు గురించి ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు వివరిస్తూ, విస్తృతంగా పర్యటి స్తున్నారని, ఏపీ ఆరోగ్య శ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబుని వైయస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు బేస్ అంటూ ముఖ్యమంత్రిని అభినందించారు.

ఈ పంట ముసాయిదా జాబితా ప్రకటన

విశాలాంధ్ర-మద్రిపూడి : మండలంలోని గార్ల పేట రైతు భరోసా కేంద్రం అంకేపల్లి రైతు భరోసా కేంద్రాలలో, వేమవరం, రామచంద్రపురం, రెవిన్యూ గ్రామాల్లో ఖరీఫ్ 2023 సంబంధిత నమోదు, తుది జాబితా రైతుల సమక్షంలో శుక్రవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, మండలంలోని అన్ని సచివాలయాల్లో రైతు భరోసా కేంద్రాల వద్ద, ఈ నెల 27 నుండి 29 వరకు ఈ క్రాప్ ముసాయిరా జాబితా సామాజిక తనిఖీకై ప్రదర్శించబడుతుందన్నారు. ఈ గ్రామ సభలో రైతు భరోసా కేంద్రాల్లోని సిబ్బంది ముసాయిదా జాబితాలో ఉన్న రైతు ఈక్రాఫ్ నమోదు వివరాల గురించి, వినిపించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే రైతు భరోసా కేంద్రాల్లోని, వి ఏ ఏ, వీహెచ్ఏ, విఎస్ఏలను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర

విశాలాంధ్ర-దర్శి : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అనంతపురం నుండి అమరావతి వరకు చేపట్టిన ప్రజాస్వామ్య పరి రక్షణ సైకిల్ యాత్రకు పొదిలి రోడ్డులోని పెద్ద కాలువ వద్ద దర్శి నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు. యాత్ర పొదిలి రోడ్డు నుండి సాగుతూ పి జి య ఎస్ కాంప్లెక్స్ కళ్యాణమండపంలో ఎస్సీల ఆత్మీయ సభలో ఎమ్మెస్ రాజు మాట్లాడారు. ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు జగన్మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉందన్నారు. 2024లో ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు. నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాగులపాటి శివ కోటేశ్వర రావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎంపీటీసీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ఉసుల్లపల్లి గ్రామంలో దనంకుల వారి వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న హనుమం తునిపాడు మండలం ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బా రెడ్డి పాల్గొని పెళ్లి కుమారుడును అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్తి తిరుపాలు, జగదాభి కొండం రాజు, కలా గురు, కత్తి అశోక్, వేసపోగు చిట్టి, కత్తి ఎజ్రా, మాస్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో జడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతుని పాడు : కనిగిరి పట్టణం లోనే పాతూరు నందు బుర్రి వారి వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హను మంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలుతో ఆశీర్వ దించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొబ్బిళ్ళ శ్రీను, చలువది నారాయణ, చింతం శ్రీను, దాసరి మురళి, దద్దాల రాములు, మోర బోయిన మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎంపీటీసీ నారాయణస్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: మండల పరిధిలోని ఉసుల్లపల్లి గ్రామంలో దనంకుల వారి వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందన వనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి పాల్గొని పెళ్లి కుమారు డును అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఉమ్మనపల్లి సర్పంచ్ బుజ్జిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ : ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలం లోని చెన్నారెడ్డిపల్లి ఉన్నత పాఠశా లలో మండల జన విజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో చెకుముకి పోస్టర్‌ను ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి ఆవిష్కరిం చారని తర్లుపాడు మండల జన విజ్ఞాన వేదిక కార్యదర్శి పి. కోటి మోహన్ తెలిపారు. నవంబర్ 10వ తేది పాఠశాల స్థాయి, నవంబర్ 30 మండల స్థాయి, డిసెంబర్ 17 జిల్లా స్థాయి, జనవరి 27,28 రాష్ట్ర స్థాయి చెకుముఖి ప్రతిభా పరీక్ష తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో నిర్వహించడం జరుగు తుందన్నారు. హైస్కూల్స్‌లో 8,9,10 చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులందరు ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొనవచ్చు. మారుతున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞాన విషయాలు పట్ల సమాజం ముందు చూపుతో వ్యవహారించాలని విద్యార్థులందరు సైన్స్ పట్ల అభిరుచిని పెంపొదించుకోవాలని ఎంపీపీ. భూలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీను సార్, సైన్స్ ఉపాధ్యాయులు రవిశేఖర్, బ్రహ్మం, అచ్చయ్య, రాజశేఖర్, పాల్గొన్నారు.